విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

నేడు పిల్లలకు ఉచిత గుండె వైద్య శిబిరం

విశాలాంధ్ర -భీమవరం: పిల్లల గుండె సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం బుధవారం ఉదయం మేంటేవారి తోటలోని అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. విజయవాడకు చెందిన పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ కె.విక్రమ్ పిల్లలను పరిశీలించి అవసరమైన వారికి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. 15 ఏళ్లలోపు వయస్సు గల చిన్నారులకు మెడికల్ క్యాంపులో ఉచిత పరీక్షలు, చికిత్స కు వైద్య సహాయం అందిస్తారని తెలిపారు. వసుధ ఫౌండేషన్, హైదరాబాద్‌కు చెందిన ఎస్.ఎల్.జి. హాస్పిటల్స్, మానవతా తదితర స్వచ్ఛంద సంస్థలు వైద్య సహాయం అందిస్తాయని వైద్య శిబిరాన్ని భీమవరం, భీమవరం చుట్టు పక్కల ప్రాంతాల వారు వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు 99490 93115, 9440859700, 6300180993, 9494338086 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

విద్యార్థులకు చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-తణుకు: వేల్పూరు గ్రామంలోని తెదేపా కార్యాలయంలో వేల్పూరు గ్రామ మాజీ సర్పంచ్ పెనుమర్తి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో తణుకు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ చేతుల మీదుగా ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థినీ విద్యార్థులకు శ్రీవిద్యానిధి వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయంగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ శ్రీవిద్యానిధి వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా గత 8 సంవత్సరాలుగా పేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ ఫీజులు, కాలేజీ ఫీజులకు సంబంధించి ఆర్థిక సహాయం అందించనున్నట్టు తెలిపారు. 2023-24 సంవత్సరానికి 16 మంది పేద విద్యార్థిని విద్యార్థులకు రూ.1 లక్ష 60వేలు ఆర్థిక సహాయం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పూరు గ్రామం ఉప సర్పంచ్ గుణ్ణం రాజారావు,గుత్తిల రంగారావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

విశాలాంధ్ర - ఉండి : వీర పేరంటాల అమ్మవారి ఆశీస్సులు అందరిపైనా ఉండాలని అక్రమ అరెస్టుపై రిమాండ్లో ఉన్న తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు వెంటనే విడుదల కావాలని ఉండి మండలం వెలివర్రు గ్రామదేవత అయిన శ్రీవీర పేరంటాల అమ్మవారి ఆలయంలో దేవి నవరాత్రుల సందర్భంగా ఉండి మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ సాగి రాజు సాంబ శివరాజు, పొత్తూరు ఫణి రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించండి

విశాలాంధ్ర - ఉంగుటూరు: వచ్చే నెల ఒకటో తేదీ నుండి జరిగే భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు, కార్యకర్తలు విజయ వంతం చేయాలని ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు కోరారు. మంగళవారం ఉంగుటూరు మండలం నారాయణపురంలో మండల టీడీపి ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటికి కార్యకర్తలు తిరిగి చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించాలని గన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఉంగుటూరు మండల టీడీపి ఎస్సీ సెల్ అధ్యక్షులు నేకూరి ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన మందులు అందించాలి

విశాలాంధ్ర - కలిదిండి: రైతులకు నాణ్యమైన మందులు అందించిన నాడే తమ వ్యాపారం అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కలిదిండిలో కైకలూరు రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏవన్ ఆక్వా రైతు బజార్‌కు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన మందులు అందించి రైతుల మన్ననలు పొందాలన్నారు. నాణ్యత గల మందులు అమ్మిన నాడే తమ వ్యాపారం దినదిన అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రొప్రైటర్ వి. పరుశురాం డిఎఆర్‌కు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి బోర్రా .సత్యవతి, ఎంపీపీ చందన. ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ నాగలక్ష్మి, సర్పంచి మసి ముక్కుల. మారుతి ప్రసన్న, అల్లూరి. మంగారావు, అనపర్తి. వడ్డికాసులు, కట్ట. వెంకట బాలాజీ, పడమటి. పాండు, కట్ట. నాగమల్లేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

28న ఉంగుటూరు నియోజకవర్గ టిడిపి సభ

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు మండలం నారాయణపురంలో ఈనెల 28వ తేదీ సాయంత్రం 3 గంటలకు జరిగే నియోజకవర్గ స్థాయి టిడిపి సభ ఏర్పాటు పనులను ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు మంగళవారం పరిశీలించారు. ఈ సభకు ఉంగుటూరు నియోజవర్గంలో ఉంగుటూరు, భీమడోలు, గణపవరం,నిడమర్రు మండలాల నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో త్వరలో వచ్చి విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు తో పార్టీ విజయం కోసం చర్చించారు. కార్యక్రమంలో నల్ల ఆనందకుమార్, కరణం పెద్దిరాజు, గురివెల్లి రాజారావు, దిద్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాకార మండపానికి భూమి పూజ

విశాలాంధ్ర - కలిదిండి: కలిదిండి శివారు భోగేశ్వర లంకలో కొలువై ఉన్న శ్రీ పార్వతీ సమేత పాతాళ భోగేశ్వర స్వామి ఆలయంలో ప్రాకార మండప నిర్మాణానికి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు దంపతులు సోమవారం భూమి పూజ చేశారు. ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాస రావు, ఆలయ ధర్మకర్తలు మండలి సభ్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. భోగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాకారం మండపం నిర్మాణం చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో చందన ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీలు కనకదుర్గారాణి, నాగలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ బనాల. బ్రహ్మాజీ, వైస్ చైర్మన్ పాము రవికుమార్, సర్పంచి మసిముక్కుల మారుతి ప్రసన్న, ఎంపీటీసీ నీలి సుమన్, ఆలయ చైర్మన్ అడవి వెంకట గంగాధర్ శర్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టైలర్ల హక్కుల సాధనకు సీపీఐ, ఏఐటీయూసీ మద్దతు

విశాలాంధ్ర-తణుకు : టైలర్లు అందరూ సంఘటితమై ఒక యూనియన్‌గా ఉండి హక్కుల సాధనకు సిపిఐ, ఏఐటియుసి అండగా ఉంటుందని సిపిఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పేర్కొన్నారు. స్థానిక వంక సత్యనారాయణ సురాజ్య భవనంలో శ్రీగంగయ్య టైలర్స్ ప్రాథమిక సహకార సంఘం లిమిటెడ్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భీమారావు మాట్లాడుతూ దేశంలో తొలి కేంద్ర కార్మిక సంఘంగా ఆవిర్భవించిన ఏఐటియుసి పోరాటాల ఫలితంగానే కట్టు బానిసత్వం నుంచి కార్మికులకు విముక్తి లభించిందన్నారు. ఎలాంటి పని గంటలు లేకుండా రోజంతా గొడ్డు చాకిరి చేస్తూ చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాలను గడుపుతున్న కార్మికులను సంఘటిత పరిచి సంఘాలు నిర్మించుకునే హక్కుతో పాటు కనీస వేతనాలు, నిర్ణీత పని గంటలు బోనస్, ఈఎస్ఐ లాంటి అనేక కార్మిక చట్టాలను సాధించుకున్నట్టు తెలిపారు. టైలర్స్ సంఘం వారికి సీపీఐ తరఫున, ఏఐటీయూసీ తరఫున ఎటువంటి సహాయ సహకారాలు కావలసినా ఎల్లప్పుడూ సిపిఐ సహకారం ఉంటుందని తెలిపారు. అనంతరం జిల్లా టైలర్స్ యూనియన్ అధ్యక్షులు కొప్పెల్ల రామకోటేశ్వర రావు పట్టణ టైలర్స్‌కు గుర్తింపు కార్డులను అందజేశారు. రానున్న రోజుల్లో ప్రతీ టైలర్ గుర్తింపు కార్డులను కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీగంగయ్య టైలర్స్ ప్రాథమిక సహకార సంఘం లిమిటెడ్ అధ్యక్షులు కత్తుల దాన వీర వెంకట సుబ్బారావు, రెడ్డి సూర్యనారా యణ, నూకెళ్ల వెంకటరత్నం, గుత్తుకొండ సుబ్బా రావు, పోతాబత్తుల ఈశ్వరరావు, తాతకుంట్ల పాండురంగా రావు, రాసాబత్తుల పుల్లారావు, యండగండి నరసింహారావు, ముంగంద శ్రీనివాస్, చిలుకోటి ఆనందరావు,సొసైటీ డైరెక్టర్ బాస్యర్ల అనంతలక్ష్మి, తణుకు పట్టణ జంట్స్, లేడీస్ టైలర్స్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వంక సత్యనారాయణ 5వ వర్ధంతి

విశాలాంధ్ర-తణుకు: స్వాతంత్ర్య సమరయోధులు, సీపీఐ అగ్రనేత, మాజీ శాసనసభ్యులు వంక సత్యనారాయణ 5వ వర్ధంతి సభ సిపిఐ కార్యాలయం సత్యనారాయణ స్వరాజ్య భవన్‌లో ఈనెల 25వ తేదీ బుధవారం జరుగుతుందని సిపిఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక రాజకీయ సామాజిక విశ్లేషకులు దేవభక్తుల పాపారావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు నేటి యుద్ధాలు కొత్త ప్రపంచ కార్యక్రమాన్ని చేయబోతున్నాయా అనే అంశంపై స్మారకోప న్యాసం ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నాయకులు, కార్యకర్తలు, వంక సత్యనారాయణ అభిమానులు తదితరులు పాల్గొనాలని కోరారు.

బాబోయ్ గోతులు!

విశాలాంధ్ర - లింగపాలెం : ఏలూరు-చింతలపూడి ప్రధాన మార్గంలోని ధర్మాజీగూడెం, మతంగూడెంలో కొంత భాగం రహదారికి గోతులు పడటంతో ప్రయాణీకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ మార్గంలో నిత్యం వేలాది వాహనాలు 24 గంటలు తిరుగుతూనే ఉంటాయి. కొన్ని చోట్ల పడిన గోతులతో ప్రయాణాలు సాగక నరక యాతన పడుతున్నారు. ధర్మాజీగూడెంలో మార్కెట్ యార్డు, మసీదు, శివాలయం సమీపంలో ఉన్న గోతులు ప్రమాదకరంగా ఉన్నాయి. వీటిని పూడ్చకపోవటం వల్ల రోజు, రోజుకు పెద్దవవుతున్నాయి. దీంతో ఇవి ప్రమాదకారిగా మారాయి. మతంగూడెంలో చంద్రన్నపాలెం వెళ్ళే సమీపంలో రహదారి దెబ్బతింది. అక్కడక్కడ ఉన్న ఈ గోతులు 200 మీటర్ల పొడవున ఉన్నాయి. వీటిని పూడ్చటంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ గోతుల వల్ల రాత్రి, పగలు అనేక ప్రమాదాలు జరిగి ప్రయాణీకులు గాయాల పాలవుతున్నారు. ఈ మార్గంలో రోడ్డు మెయింటినెన్స్ కోసం రూ. 10 లక్షలు అంచనాలతో ప్రభుత్వానికి చాలా కాలం క్రితం ప్రతిపాదనలు పంపారు. వీటిని మంజూరు చేయించేందుకు ఏ పాలకుడు చొరవ చూపటంలేదనే విమర్శలు చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి దెబ్బతిన్న రహదారిని మరమ్మతు చేయించాలని ప్రయాణీకులు, ప్రజలు కోరుతున్నారు.

తెదేపాతోనే సుపరిపాలన

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యం అని టిడిపి కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణారావు పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెదేపా రాష్ట్ర పిలుపు మేరకు సైకోపోవాలి పత్రాలను తగలబెట్టారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని అనేకమైన దాడులు కొనసాగుతున్నాయని, భారతదేశంలోని రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని జగన్ తయారు చేశారని, రాష్ట్ర అభివృద్ధిలో వైసిపి ప్రభుత్వం విఫలం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, బెల్లాన శ్రీనివాస్, సంకు కృష్ణ, షేక్ బాషా, కొడెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే పైప్ లైన్‌కు మరమ్మతులు చేయించండి

విశాలాంధ్ర-పాలకొల్లు: పాలకొల్లు పట్టణం18వ వార్డు, విద్యుత్ సబ్ స్టేషన్ సమీప ప్రాంతంలో పాడయిన మంచినీటి పైప్ లైన్ ను సోమవారం పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల పరిశీలించారు. త్రాగునీరు సరిగా సరఫరా కావడం లేదని గమనించిన ఎమ్మెల్యే స్పందించారు. అక్కడినుండే అధికారులతో ఫోన్లో మాట్లాడారు. మరమ్మత్తు పనులు వెంటనే పూర్తిచేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ లోపు రోజుకు రెండు సార్లు టాంకర్ ద్వారా త్రాగునీరు పంపుతానని హామీ ఇచ్చారు.

కలవపూడిలో జగనాసుర దిష్టిబొమ్మ దగ్ధం

విశాలాంధ్ర-కాళ్ళ: కలవపూడి గ్రామంలో ఉండి మాజీ ఎంఎల్ఏ వేటుకూరి వెంకట శివరామరాజు స్వగృహంవద్ద జగనాసుర దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. 'మనం చేద్దాం జగనాసుర దహనం' పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపట్టింది. వైసిపి ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండిస్తూ ' సైకో జగన్ పోవాలి' అని ఉండి మాజీ ఎం ఎల్ వేటుకూరి వెంకట శివ రామరాజు ఆధ్వర్యంలో కలవపూడి గ్రామంలో జగనాసుర దహనం దిష్టిబొమ్మను దహనం చేశారు. 'పదితలల జగన్ దిష్టిబొమ్మను రావణాసుర రూపంలో తయారుచేసి జగనాసుర దహనం' కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రపంచ శాంతి వర్ధిల్లాలి

విశాలాంధ్ర -భీమవరం: దేశాల మధ్య సమైక్యత ప్రపంచ శాంతి ఐక్య రాజ్య సమితి ప్రధాన లక్ష్యమని ఐఎఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు అన్నారు. క్విట్ ఇండియా స్థూపం వద్ద జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో ఐక్య రాజ్య సమితి దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెల్లబోయిన మాట్లాడుతూ 1947లో ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీ అక్టోబరు 24ను ఐక్యరాజ్యసమితి చార్టర్ వార్షికోత్సవంగా ప్రకటించిందని, ఇది ప్రపంచం లోని ప్రజల లక్ష్యాలను తెలుసుకొనేందుకు, ఐక్యరాజ్య సమితి విజయాలను కొనియాడబడేందుకు, వారి మద్దతును కూడగట్టుకొనుటకు ఐక్యరాజ్యసమితి దినోత్సవం ప్రజలకు అంకితమివ్వబడుతున్నదన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రపంచ శాంతి నెలకొల్పాలని ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్, ఎస్ కె చాన్ పాషా, డిఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాల లైబ్రేరియన్ ఎం.శిరీష, గంటా సుందర్ కుమార్, వారణాసి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలు, పేదలను ఆదుకోవాలి

నేటి నుండి గ్రామ సచివాలయాల వద్ద బికేఎంయు ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: రాష్ట్రంలో ఏర్పడిన కరువు పరిస్థితుల నుండి వ్యవసాయ కూలీలు,పేదలు,రైతు కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కరువు పరిస్థితిని అంచనా వేసి కరువు మండలాలను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 25వతేదీ బుధవారం నుండి 30వ తేదీ వరకు ఏలూరు జిల్లాలోని అన్ని సచివాలయాల ముందు ధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి కుంచే వసంతరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో కోస్తా తీరం వెంబడి వున్న జిల్లాల్లో కూడా తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. కరువు నుండి పేదలను, వ్యవసాయ కూలీలను, రైతులను విముక్తి చేసి వలసలు ఆపడానికి కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి కరువు మండలాలకు చెందిన వ్యవసాయ కూలీలు, పేదల కుటుంబాలకు నెలకు రూ.10 వేలు కరువు పెన్షన్‌తో పాటు ప్రతీ నెల 35 కేజీల బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కరువు నివారణకు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర -కొయ్యలగూడెం : రాష్ట్రంలో కరువు నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండలంలో దిప్పకాయలపాడు గ్రామంలో సిపిఐ గ్రామ శాఖా సమావేశం చెక్కిరెడ్డి సోమరాజు ఇంటి వద్ద ఆకుల రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జమ్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల వలన మెట్ట, ఏజెన్సీ ప్రాంతాలలో వంటలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. వ్యవసాయ శాఖ పంట నష్టపోయిన మండలాలను పర్యటించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి తక్షణం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితిని అంచనా వేసి వ్యవసాయ కూలీలు, రైతు కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజల జీవితాలు అస్తవ్యస్తంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలను తక్షణం ఉపసంహరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మండలంలో అనేక భూ పోరాటాలు చేసి పేద ప్రజలకు భూమి పంపించిన ఘనత సిపిఐదేనన్నారు. ఈ కార్యక్రమంలో ముదునూరు లక్ష్మీ, ఆకుల దుర్గమ్మ, సిహెచ్. సత్యవతి,తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ ఆశయ సాధనకు పునరంకితం కావాలి

విశాలాంధ్ర -భీమవరం: నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి లంక కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా సమితి పార్టీ సమావేశం భీమవరంలో దండు శ్రీనివాసరాజు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లంక మాట్లాడుతూ నవంబరులో జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్ల మహాసభలు నిర్వహించాలని, డిసెంబర్ నెలాఖరుకు పార్టీ అనుబంధ సంఘాలైన రైతు సంఘం, మహిళా సంఘం, విద్యార్థి సంఘాల మహాసభలు నిర్వహించుకుని గ్రామశాఖలను బలోపేతం చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో వంద స్థానాల్లో, ఆంధ్రప్రదేశ్ లో ఏభై స్థానాల్లో పోటీ చేయడానికి పార్టీ తీర్మానించిందని ఆ దిశగా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో కను మూరు వెంకటపతి రాజు, తిరుమాని వనమరాజు, దుగ్గిరాల శ్రీనివాస్, వాటాల కోటేశ్వరరావు, కె.రాంబాబు, కొత్తపల్లి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE HIGH COURT OF ANDHRAPRADESH::AMARAVATHI
M.A.C.M.A.No: 236 / 2023
Between:
The National Insurance Co. Ltd.Rep by its Divisional Manager,Eluru,West Godavari. ...Appellant
And
Vadali Mariyamma and Others ....Respondents
To
R-1: Vadali Mariyamma,W/o.Late Moshen.
R-2: Vadali Glory, D/o.Late Moshen.
R-3: Vadali Immanuel,S/o.Late Moshen, Respondents 2 and 3 being minors rep.by their mother 1st respondent herein.
R-4:Vadali Sarojini, W/o. Late Immanuel, Respondents 1 to 4 are R/o.Vatluru Village, Pedapadu Mandal, West Godavari Dist.
R-5:Chukka Nagamani,W/o.Krishna Rao, Owner of Lorry bearing No.AP31V9252, R/o.J.P.Road, Bhimavaram, West Godavari Dist.
పైనెంబరు అప్పీలుపిటీషనలో 1 to 5 రెస్పాండెంట్స్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:09-11-2023కి వాయిదావేసినారు. కావున ఆ రోజున ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును. (శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:09-11-2023
మన్నవశ్రావణ్ కుమార్, అప్పిలెంటు తరుపు అడ్వకేట్, "అపరాజిత", 4/19 బ్రాడీపేట, గుంటూరు,సెల్: 94402 60814

ఒరిజినల్ లింకు దస్తావేజులు పోయినవి
పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, గుమ్ములూరు గ్రామ కాపురస్తులు **కోపల్లి రాంబాబు గారి భార్య కోపల్లి పద్మావతి** అను నేను ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా ఆకివీడు (మాదివాడ గ్రామం తాలూకు నేను కొనుగోలు చేసుకొన్న **రి.స.నెం. 246/2** లో గల స్థిరాస్థి కి సంబంధించి ఉండి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన **గొట్టిపూళ్ళ అరుణ కుమారి (భర్త) నారాయణ రావు** అను వారి పేరున గల లింకు దస్తావేజు నెం. **2774/1993** గల ఒరిజినల్ దస్తావేజులు ది. **20-10-2023** వ తేదీన గుమ్ములూరు గ్రామం నుండి ఆకివీడు వచ్చుచుండగా మార్గమధ్యములో పడిపోయినవి. సదరు ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యడల ఈ క్రింది చిరునామాకు అందించవలసినదిగా కోరడమైనది.
కోపల్లి పద్మావతి, భర్త రాంబాబు,
గుమ్ములూరు-534 235, ఆకివీడు మండలం.
ఫోన్ నెం. 94401 81339.

ఆక్వా ఎక్స్ ఇండియా 2023కు గోపికి ఆహ్వానం

విశాలాంధ్ర - పాలకొల్లు: భీమవరంలో నవంబర్ 2, 3, 4 తేదీల్లో, భీమవరం ఆర్కే కన్వెన్షన్ లో ఆక్వా ఎక్స్ ఇండియా 2023 కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో పాలకొల్లు నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి గుడాల గోపిని, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి వెంకట శ్రీనివాస్, మంగళవారం కలిశారు. పాలకొల్లు వైసీపీ కార్యాలయానికి వచ్చి, గుడాల గోపిని సదస్సుకు రావలసిందిగా ఆహ్వానం అందజేశారు. పలువురు ఆక్వా ప్రతినిధులు పాల్గొన్నారు.

నూజివీడులో దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-నూజివీడు : ఆంధ్రా మైసూర్‌గా పేరుగాంచిన నూజివీడులో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుండి పట్టణంలోని అమ్మవారి ఆలయాలు భక్తులతో పోటెత్తాయి.కోట మహిషాసుర మర్ధని అమ్మవారి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు.దసరా నవరాత్రులు సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన బొమ్మల దుకాణాలు పట్టణ పురవీధులకు మరింత వన్నె తెచ్చాయి. సోమవారం నూజివీడు ప్రజానీకం విజయదశమిని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.నూజివీడు పోలీసు సిబ్బంది అమ్మవారి ఆలయంలో ఏటా ఆనవాయితీ ప్రకారం ఆయుధపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం నూజివీడు జమిందారీ ఎస్టేట్ వద్ద జమిందారు వంశస్థులు శమీ పూజ నిర్వహించి జమ్మికొట్టి దసరా ఉత్సవాలను ప్రారంభించారు.

నూజివీడు నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ : చిన్నం రామకోటయ్య

విశాలాంధ్ర-నూజివీడు : నూజివీడు మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య తన రాజకీయ వైఖరిని వెల్లడించారు.రానున్న ఎన్నికలలో నూజివీడు నుండి ఇండిపెండెంట్‌గా ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధంగా వున్నట్లు తన నిర్ణయాన్ని వెల్లడించారు. సోమవారం మండలంలోని సుంకొల్లు గ్రామ పరిధిలో చిన్నం రామకోటయ్య తన అనుయాయులు,శ్రేయోభిలాషులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నం మాట్లాడుతూ నూజివీడు అభివృద్ధి కోసం ప్రజల శ్రేయస్సు కోసం రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించాలనుకుంటున్నట్లు ప్రకటించారు.

జనసేన పార్టీలోకి చేరికలు

విశాలాంధ్ర-ఏలూరు: ఇతర పార్టీలకు చెందిన నేతలు జనసేన పార్టీలోకి చేరారు. బుధవారం 6వ డివిజన్ శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో ముఖాముఖి కార్యక్రమం సందర్భంగా జనసేన పార్టీలోకి చేరిన నేతలను పార్టీ కండువా కప్పి అనంతరం జరిగిన సభలో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ త్వరలో వైసిపి పాలన నుండి రాష్ట్రానికి విముక్తి కలుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి అనేదే లేదన్నారు. అన్ని రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నా యన్నారు. పారిశ్రామిక వేత్తలను వేధించడంతో పరిశ్రమలన్ని ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్ళిపోయాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే నానిని ఏలూరు నుంచి విశాఖకు తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సిరిపల్లి ప్రసాద్, జనసేన పార్టీ ఏలూరు నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, ఆరో డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యమని, గ్రామ అభివృద్ధికి చేపట్టే పనులకు ప్రతి ఒక్కరు సహకరించాలని బయ్యనగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ లింగిశెట్టి అనంతలక్ష్మి పేర్కొన్నారు. గ్రామంలోని జీజీ ఎంపి నిధుల ద్వారా రూ.3 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీని గ్రామంలోని సర్పంచ్ వార్డు సభ్యులు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనంతలక్ష్మి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం బాలరాజు పర్యటించారని, ఆయన ఆదేశాల మేరకు గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ అభివృద్ధికి తమ సహకారాలు అందించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోరుకొండ లలిత విగ్నేష్, వార్డు మెంబర్లు ప్రసన్న, పువ్వలసరి రాంబాబు, బాలం సూర్యనారాయణ, లింగిశెట్టి శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

రూ. 89 లక్షలతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర -కైకలూరు : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ముందుకు తీసుకు వచ్చి ఈ రోజు ఒకే చోట తామర కొల్లులో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, గ్రామ ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పి ఏ సమయంలోనైనా ఎటువంటి సమస్య వచ్చిన ఆ గ్రామంలోనే పరిష్కారం అయ్యే విధంగా వ్యవస్థలను అభివృద్ధి పరిచి సేవలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డికే దక్కుతుందని శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. కైకలూరు మండలం తామరకొల్లు గ్రామ సచివాలయ పరిధిలో రూ.89 లక్షల నిధులతో మంజూరై నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, గ్రామ ఆరోగ్య కేంద్రాల భవనాలకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ భట్రాజు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాసుబాబుకు సన్మానం

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామంలో వైఎస్సార్ జగనన్న కాలనీ గృహ ప్రవేశాలు విజయ వంతం చేసిన సందర్భంగా ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబును వైఎస్సార్సీపీ కమిటీ సభ్యులు సన్మానించారు. మంగళవారం నిడమర్రు మండలం బువ్వనపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు వెళ్లి మెమొంటో అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో చేబ్రోలు విశాల పరపతి సొసైటీ చైర్మన్ యెలిశెట్టి పాపారావు బాబ్జి, ఎంపీటీసీ రాయి లక్ష్మి, మాజీ సర్పంచ్ కరణం బుజ్జి, ఆకుల రాజా తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణతోనే మాదిగలకు ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-టి నరసాపురం: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు ఉజ్వల భవిష్యత్తు వుంటుందని ఎంఆర్పీఎస్ పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి లంకా జయబాబు తెలిపారు. టి నరసాపురంలో బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహం ముందు మాదిగల విశ్వరూప మహా సభ పోస్టర్ ను ఎంఆర్పీఎస్ నాయకులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 7 తేదీన హైదరాబాద్ లో జరిగే మాదిగల విశ్వరూప మహా సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తనగాల వీర వెంకయ్య, నార్లపాటి వెంకటేశ్వరరావు నార్లపాటి దుర్గారావు, నందిపాము వెంకటేష్, మోదుగు సుధాకర్,బర్రె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.